## క్లుప్తంగా

### చేయూత



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన కదారి ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బుధవారం చిన్ననాటి స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 10 వేల సాయం అందజేశారు. మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, భిక్షపతి, సతీష్, కమార్, హరినాథ్, మురళి, యాదవ రెడ్డి, సుధాకర్, నర్సింగరావు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, యాదగిరి ఉన్నారు.

### వైద్యనాథ స్వామి దేవాలయ అభివృద్ధి చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ శివారు తలకాయల గుట్ట వద్ద ఉన్న కాకతీయుల కాలం నాటి భైరవగుట్ట వైద్యనాథస్వామి దేవాలయం పునర్వైభవానికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కృషి చేయాలని ఆలయ నిర్వాహకులు, శివ భక్తుడు భూనేటి కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సీఎం కార్యాలయంలో కిషన్‌రెడ్డి వినతిపత్రాన్ని అందించారు.

### ఎల్‌ఓసీల అందజేత



జనగామ రూరల్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్‌ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. పెంబర్తి, మరిగడి గ్రామాలకు చెందిన గోదల స్వాతికి రూ.2,50లక్షల, మరిగడి గ్రామానికి చెందిన బొల్లి ఎల్లయ్యకు రూ. లక్ష ఎల్‌ఓసీలను కుటుంబ సభ్యులకు ఆయన బుధవారం అందజేశారు. గ్రామ అధ్యక్షుడు బండ్రు సిద్ధులు, మరిగడి అధ్యక్షుడు కర్రె పరుశురాములు, గణిపాక మహేందర్, దూడల సిద్ధయ్య, చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, శీలం కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

#### బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుంటుంది


తరిగొప్పుల: బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన పాశం వెంకటమ్మకు మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.3 లక్షలు మంజూరయ్యాయి. ఈ మొత్తానికి సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాన్ని నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అందజేశారు. జొన్నగోని కిష్టయ్య, బుసా అంజయ్య, రాజశేఖర్, బొమ్మెన రమేష్, తేరాల ఉమేష్,పాశం కిష్టయ్య, మధుగుప్త,కుమ్మరి రాజు, గోపగోని నరేష్ పాల్గొన్నారు.

### కుంగిన కల్వర్టుల పరిశీలన



తరిగొప్పుల: మండలంలోని పోతారం నుంచి అమ్మాపూర్ వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా కుంగిన కల్వర్టులను ఆర్‌అండ్‌బీ డీఈ అశోక్ బుధవారం పరిశీలించారు. ఇటీవల వర్షాలకు కల్వర్టులు కుంగిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగడం, పోతారం, సోలీపూర్ మీదుగా అంకుషాపూర్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసు రద్దు చేయడంతో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. దీంతో ఆయన సంబంధిత అధికారులకు సూచించడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు కల్వర్టులను పరిశీలించారు. కల్వర్టు మరమ్మతులకు నివేదికను తయారు చేయడం జరిగింది. త్వరలోనే కల్వర్టు మరమ్మతులు చేపట్టనున్నట్లు డీఈ అశోక్ తెలిపారు.

### యూనిఫామ్‌ల పంపిణీ



బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచిత యూనిఫామ్‌లను పంపిణీ చేసినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి తెలిపారు. బుధవారం గ్రామంలోని జీపీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పార్టీ తరుపున యూనిఫామ్‌లను అందించినట్లు తెలిపారు. అక్టోబర్ 2 వరకు సేవా పక్షం కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, కొక్కలకొండ వెంకటేష్, సాంబయ్య, ఏల రాజశేఖర్, గడ్డోజు రవీంద్రచారి, సిద్దులు, భానుచందర్, బాలయ్య, బాలరాజు మరియు గ్రామస్తులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

# తీరనున్న కరెంట్ కష్టాలు

- కొండాపూర్‌లో ముమ్మరంగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు

చిల్పూరు: సాగునీటి వసతులు లేని కొండాపూర్ గ్రామంలోని రైతులు బోర్లు, బావుల ద్వారా పంటలు సాగు చేసుకుందామంటే విద్యుత్ లో ఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీంతో స్థల లేకరణ చేసి ఇస్తే 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఈ ఏడాది మార్చిలో రూ. 2.50 కోట్ల విలువతో విద్యుత్ ఉప కేంద్రానికి కడియం శంకుస్థాపన చేశారు. మరో మూడు నెలల్లో పూర్తి చేస్తే గ్రామ ప్రజలకు, రైతులకు లోఓల్టేజీ సమస్య తీరనుంది.



కొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న సబ్‌స్టేషన్

### ఎమ్మెల్యే శ్రీహరి కృషితోనే..



గ్రామ రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న లో ఓల్టేజీ సమస్య ఎమ్మెల్యే కడియం కృషితో తీరనుంది. సబ్‌స్టేషన్ నిర్మించే లోగా దేవాదుల రిజార్వాయర్ నుంచి సాగు నీటి కాల్వల పనులు కూడా పూర్తయితే సమస్యలు తీరుతాయి.

- పుట్ట రాజు, రైతు

### సమస్యకు పరిష్కారం దొరికింది



గ్రామంలో ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న కరెంట్ సమస్యకు ఎమ్మెల్యే కడియం సహకారంతో పరిష్కారం దొరికింది. గత పాలకులకు సమస్య విన్నవించినా పట్టించుకోలేదు. ప్రస్తుతం సబ్‌స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి.

- మోతె అనీల్, రైతు

### మూడు నెలల్లో సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయిస్తాం



కొండాపూర్‌లో చేపట్టిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు మూడు నెలల్లో పూర్తి చేసి సరఫరా అందజేస్తాం. రైతులు పంటలు కోయగానే లైన్ పనులు మొదలవుతాయి. అప్పటి వరకు సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయిస్తాం.

- గోలి లక్ష్మీనారాయణ, చిల్పూరు ట్రాన్స్‌కో ఏఈ

# 21 నెలల్లో రూ.1,026 కోట్ల నిధులు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



రఘునాథపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

రఘునాథపల్లి: ఎమ్మెల్యేగా గెలిచిన 21 నెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి రూ.1,026 కోట్లు తీసుకువచ్చినట్టు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 46 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, 32 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కడియం మాట్లాడారు. 15 యేళ్ల అధికార పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగిన వ్యక్తి తినుడు, తాగుడు, చిల్లర పనులు, చిలిపి చేష్టలు, అవినీతి, అక్రమాలతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించాడని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నుద్దేశించి మండిపడ్డారు. కాగా, కన్నాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ నేత లోనె శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరనంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్ ఫణికిషోర్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, ఏఓ కాకి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డి, మేకల నరేందర్, లింగాజీ తదితరులు పాల్గొన్నారు.

#### నియోజకవర్గ అభివృద్ధి ఆగదు

చిల్పూరు: గత ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు ఎన్ని ఆరోపణలు చేసినా నియోజకవర్గ అభివృద్ధి ఆగదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి-44 , షాదీముబారక్-32తోపాటు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ లోకేశ్, ఏఆర్‌ఐ అర్జున్, చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, మార్కెట్ చైర్మన్ లావణ్య, మల్లారెడ్డి, గనగోణి రమేశ్, వెంకటరమణాదేవి, చిర్ర నాగరాజు, గడ్డమీది సురేశ్, ఇల్లందుల యాదగిరి, జంగం రవి, పేరాల సుదాకర్, షకీల్, వెన్నం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

#### మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తాటికొండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వనిత టీస్టాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఏపీడీ నూరోద్దీన్, ఏఎంసీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు



చిల్పూరు: పోషణ మాసంలో మాధవీలత తదితరులు



జనగామ: బతుకమ్మ ఆడుతున్న అంగన్‌వాడీలు

జనగామ: పట్టణంలోని సత్రం కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసం ఉత్సవాలను పురస్కరించుకుని పోషణ కార్యక్రమంతో పాటు బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడి, అనంతరం వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పూర్ణిమ, అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణలత, శ్రీజయ, రజిత, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: తల్లి పాలతోనే బిడ్డలు మంచి ఆర్యోగ్యంగా ఉంటారని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి మాధవీలత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

జనగామ రూరల్: పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని వడ్లకొండ క్లస్టర్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత అన్నారు. వడ్లకొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణామాసం సందర్భంగా తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు.

# పేదల భూముల కబ్జా యత్నాన్ని విరమించుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



బాధితుల భూములను పరిశీలిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లిలో మంత్రి, ఇతర పెద్దల అండతో ఓ వ్యక్తి దశాబ్దాలుగా కబ్జాలో ఉన్న పేదల భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమని, ఇప్పటికైన కబ్జా యత్నాన్ని విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం సీపీఎం బృందంతో ఆయన అశ్వరావుపల్లి శివారులో మండల ఎల్లయ్య, వెంకటయ్య భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్లుగా 217 సర్వే నంబర్ లో పేద రైతులైన ఎల్లయ్య, వెంకటయ్య సాగు చేసుకుంటున్న భూములు తమవని బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులకు దిగుతున్నారన్నారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు భూ కబ్జా యత్నం చేస్తున్న వ్యక్తికి సహకరిస్తున్నారని ఆరోపించారు. బాధితులకు సీపీఎం అండగా ఉంటుందని, అధికారులు పేద రైతులకు న్యాయం చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బొట్లశేఖర్, భూక్య చందునాయక్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చాలి

జనగామ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఆసరా పింఛన్లు పెంచి ఇస్తామన్న హామీని నెరవేర్చాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెంబర్తిలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జీపీ వద్ద నిరసన తెలిపి కార్యదర్శి ప్రఫూల్‌కు వినతిపత్రం అందజేశారు. నిర్మల భాస్కర్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

సాక్షి నెట్‌వర్క్: దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



జనగామ: బాలాజీనగర్ ఎల్లమ్మ తల్లి ఆలయంలో..



జనగామ: అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



పాలకుర్తిటౌన్: సోమేశ్వరాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: పూజలు చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: కొన్నెలో..



నర్మెట: హన్మంతాపురంలో..

### సన్మానం



జనగామ రూరల్: సీఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డిని బుధవారం జిల్లా ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సత్కరించారు. మౌలానా అన్వర్, ఎండీ అఫ్జల్, రియాజుల్లా, తాహసిన్, కలీమ్, అంకుషావలీ, అరీఫ్, పాషా తదితరులు ఉన్నారు.

#### సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



జఫర్‌గఢ్: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంకటేశ్వర్లు పార్టీ బృందంతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల నాగేశ్‌గౌడ్, బుర్ర తిరుపతిగౌడ్, మాజీ సర్పంచ్ గాదెపాక చిరంజీవి, నేరెళ్ల రాజు, బైరి పవన్‌గౌడ్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

#### శ్రమదానం

జనగామ రూరల్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ రోడ్డు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక గీతాశ్రమం, గాయత్రి మాతా ఆలయంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డోజర్‌తో పిచ్చిమొక్కలను తొలగించారు. ముఖ్యఅతిథిగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, బ్యాంకు మేనేజర్ రాజేష్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

#### నేటి నుంచి సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన

కొడకండ్ల: సాదాబైనామా ద్వారా భూముల పట్టాల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను గురువారం నుంచి మండలంలో పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కోల చంద్రమోహన్ తెలిపారు. 25న పాకాల, రేగుల, 26న నర్సింగాపురం, రంగాపురం, 27న లక్ష్మక్కపల్లి, ఏడునూతుల, 29న రామవరం, మొండ్రాయి, కొడకండ్ల గ్రామాల్లో పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, సాదాబైనామా కింద మండలంలో మొత్తం 2,989 సర్వేనంబర్లకు సంబంధించి 2,284 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

#### పాలకుర్తి మండల పరిధిలో..

పాలకుర్తి టౌన్: సాదా బైనామాల ద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసేందుకు గురువారం వారం నుంచి దరఖాస్తులను పరిశీలిచడం జరుగుతుందని తహసీల్దార్ నాగేశ్వరచారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో 4,678 దరఖాస్తులు రైతుల నుంచి అందినట్లు పేర్కొన్నారు. 25న చెన్నూరు, అయ్యంగారిపల్లి, బమ్మెర, 26న వావిలాల, ఈరవెన్ను, తిరుమలగిరి, 27న మంచుప్పుల, కోతులబాద్, మల్లంపల్లి, 29న గూడూరు, లక్ష్మీనారాయణపురం, విస్నూరు, 30న దర్దేపల్లి, మైలారం, శాతాపురం, అక్టోబర్ 4న ముత్తారం, తీగారం, తొర్రూరు, 6న పాలకుర్తి, కొండాపురం, వల్మిడి గ్రామాల్లో దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

## సంక్షిప్త సమాచారం


#### న్యాయం చేయండి

రఘునాథపల్లి: గోవర్ధనగిరి శివారులోని ఉమ్మడి గొల్లకురుమ కులస్తులకు చెందిన భూమి ఇతరుల పేర అక్రమంగా పట్టా జరిగిందని, తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బుధవారం కులపెద్దలు తహసీల్దార్ ఫణి కిషోర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తోటకూర సదానందం, రాజు, కొమురయ్య, కుమారస్వామి, అశోక్, అయిలయ్య ఉన్నారు.

#### రక్తదానంలో పాల్గొనాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు (గురువారం) నిర్వహించే శిబిరంలో స్వచ్ఛందంగా అందరూ పాల్గొని రక్తదానం చేయాలని సూపరెండెంట్ శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం రక్తదానం శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ప్రతీ సబ్ సెంటర్ నుంచి కనీసం ఐదుగురు దాతలను పంపించాలని ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు సూచించారు.

#### సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలి



జఫర్‌గఢ్: యువత, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్‌ఎస్‌ఎస్ సేవా సంస్థ అధికారి బి.రాజు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీపాల్‌రాజు అధ్యక్షతన జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు పాషా, సుమన్, జీవన్‌జ్యోతి, శకుంతల, శిరీష, తిరుపతయ్య, సాయి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

#### ఒకేషనల్ ఇంటర్న్‌షిప్‌కు వెల్ది విద్యార్థులు

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఒకేషనల్ లెవెల్-4 ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ బుధవారం తెలిపారు. దసరా సెలవుల్లో భాగంగా ఈ నెల 22 నుంచి అక్టోబర్ 1 వరకు పదిరోజుల పాటు నిర్వహించే శిక్షణ జిల్లా కేంద్రంలోని స్వామి జిమ్ అండ్ ఫిట్నెస్ సెంటర్, ఫ్రెండ్స్ డిజిటల్ స్టూడియోల్లో ప్రారంభమైందన్నారు. రెగ్యులర్ క్లాసెస్‌తో పాటు ఇలాంటి ఇంటర్ షిప్ శిక్షణ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. శిక్షకులు స్వామి, వాసుదేవ్, వినోద్‌కుమార్, రేణుకల ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

#### వ్యసనాలకు బానిస కావొద్దు

బచ్చన్నపేట: యువత వ్యసనాలకు బానిస కావొద్దని ఇన్‌చార్జ్ ఎస్సై చెన్నకేశవులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ప్రజలు ఏ ఆపద వచ్చినా డయల్ 100కు ఫోన్ చేస్తే ఆదుకుంటామని అన్నారు. కానిస్టేబుళ్లు నర్సిరెడ్డి, రాకేశ్, నవీన్, శ్రీనివాస్, అఖిల పాల్గొన్నారు.

#### పీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



చిల్పూరు: ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రీపతిపల్లి గ్రామంలో బుధవారం బీజేపీ నాయకుడు పొలబోయిన జోగులు ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్ పీఎం మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాదుగాయ రమేష్, తోకల సంపత్ రెడ్డి, కందుకూరి రజనీకర్, శ్రీనివాస్, కనకరాజు, శివ, అనీల్, గణేష్, కిష్టయ్య పాల్గొన్నారు.

#### అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కొడకండ్ల: అర్హులైన నిరుపేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేశ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. భిక్షపతి, మధుసూధన్, యాకయ్య, సతీష్‌గౌడ్, కుమారస్వామి, మనోహర్, ఝెన్నం శ్రీనివాస్, సోమయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

#### ఆర్థికసాయం

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన రడపాక లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్ బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రడపాక దేవదాసు, హరిబాబు, సుధాకర్, ఆనందం, ఏలీయా, భిక్షపతి, ఆరోగ్యం, కలకోటి రవి, రడపాక కుమార్ ఉన్నారు.